క్లుప్తంగా

ప్రజారోగ్యమే సీఎం జగన్ ధ్యేయం



పెదమల్లంలో మహిళకు వైద్య పరీక్షలు చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

పెనుగొండ: ప్రజారోగ్యమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా ఆచంట మండలం పెదమల్లంలో సోమవారం ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఇంటిలోని సభ్యుల ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది.

భయపెడుతున్న వంతెన రోడ్డు

నరసాపురం: పట్టణంలోని రుస్తుంబాదలో మంగళగుంటపాలెంకు వెళ్ళే వంతెన మార్గం వాహనదారులను భయపెడుతోంది. వంతెన ఎక్కే మార్గంలో ఇరువైపులా కూడా రాళ్ళు పైకిలేచి ప్రమాదకరంగా ఉన్నాయి. రోడ్డు శిథిలమైంది. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. సైకిళ్ళపై వెళ్ళే స్కూల్ విద్యార్థులు ప్రతిరోజూ పడిపోతున్నారని స్థానికులు చెప్తున్నారు. ఎంతోకాలంగా ఈ వంతెన మార్గంవైపు రోడ్డుకు మరమ్మతులు చేయలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

అలరించిన ప్రవచనం



ప్రవచనాలు ఇస్తున్న రవితేజ

పెనుగొండ: వడలి గ్రామ దేవత మండాలమ్మ ఆలయంలో చిలకలపూడి పాండురంగ ఆస్థాన దేవస్థానం గురువు, చాగంటి కోటేశ్వరరావు శిష్యుడు రవితేజ ప్రవచనం అలరించింది. సోమవారం ఆలయంలో శ్రీకృష్ణుని లీలలు, మహిమలను భక్తులకు ప్రవచించారు. భగవంతుని నమ్మి ప్రార్థించిన వారికి సుఖసంతోషాలు విరాజిల్లుతాయని ప్రవచించి భక్తులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో గోవింద సాయి గీతా సమాజం, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వార్డుల్లో పర్యటించిన గుడాల గోపి



28వ వార్డులో పర్యటిస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల గోపి

పాలకొల్లు అర్బన్: పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం కురిసిన భారీ వర్షానికి పల్లపు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. పట్టణంలోని పలు వార్డుల్లో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) పర్యటించారు. మున్సిపల్ అధికారులతో మాట్లాడి పల్లపు ప్రాంతాల్లో నిలిచిపోయిన నీటిని బయటకు పంపే ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే యళ్లవానిగరువులో నీట మునిగిన పల్లపు ప్రాంతాల్లో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్ పంచాయతీ అధికారులతో పర్యటించారు. మురుగు నీరు బయటకు మళ్లించేందుకు తక్షణ ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్యదర్శి ముచ్చర్ల నాగేశ్వరరావు (చిన్నా) ఆయన వెంట ఉన్నారు.

కొంతేరు సొసైటీ శత జయంతి ఉత్సవాలకు సిద్ధం



కొంతేరు సొసైటీ మహాజన సభలో మాట్లాడుతున్న జక్కంశెట్టి సుభాష్ చంద్రబోస్

యలమంచిలి: కొంతేరు సొసైటీ ఏర్పడి ఈ ఏడాది డిసెంబర్‌తో 99 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వచ్చే ఏడాది జనవరిలో సొసైటీ శత జయంతి ఉత్సవాలు చేయాలని మహాజన సభలో నిర్ణయించారు. సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ జక్కంశెట్టి సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన సంఘ కార్యాలయంలో సోమవారం జరిగిన మహాజన సభలో ఈ మేరకు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బోస్ మాట్లాడుతూ ఈ ఏడాది (2022–23 ఆర్థిక సంవత్సరంలో) సంఘానికి 21.42 లక్షలు నికర లాభం వచ్చినట్లు చెప్పారు. సంఘ కార్యదర్శి మణుగుల శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జగనన్న పాల వెల్లువ కేంద్రంలో పాలు పోస్తున్న 17 మంది రైతులకు రూ.31 వేలు రుణం మంజూరు చేసినట్లు చెప్పారు. అనంతరం సంఘంలో ఈ ఏడాది మార్చి ఒకటి నుంచి ఆగస్టు 31వ వరకు జరిగిన ఆర్థిక లావాదేవీలను వివరించారు. కార్యక్రమంలో సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యులు నిమ్మకాయల సత్యనారాయణ, యల్లమిల్లి వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.

నెల రోజుల్లోనే ప్రధాన సమస్యల పరిష్కారం

- మున్సిపల్ సాధారణ నిధులతో పనులకు ప్రతిపాదనలు
- వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల గోపి



పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వార్డు ఇన్‌చార్జ్‌ల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల గోపి

పాలకొల్లు అర్బన్: పట్టణంలోని వార్డుల్లో రోడ్లు, డ్రెయిన్‌లు, పైపులైన్‌లు, వీధిలైట్లు తదితర ప్రధాన సమస్యలు నెలరోజుల్లోపే పరిష్కరించనున్నట్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) వెల్లడించారు. పాలకొల్లులోని పార్టీ కార్యాలయంలో సోమవారం పట్టణంలోని 31 వార్డు ఇన్‌చార్జ్‌లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో అన్ని వార్డుల్లో వీధిలైట్ల సమస్య వారం రోజుల్లోనే పరిష్కారం కానుందన్నారు. వార్డు ఇన్‌చార్జ్‌లు ప్రాధాన్యత పనులను సూచించాలని గోపి కోరారు. దీంతో ఆయా వార్డు ఇన్‌చార్జ్‌లు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వార్డు ఇన్‌చార్జ్‌లు సూచించిన పనులన్నింటికీ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులను గోపి కోరారు. అలాగే గతంలో పనులు ప్రతిపాదించి, కొన్ని కారణాల వలన నిలిచిపోయిన పనులు, అలాగే మధ్యలో పనులు నిలిచిపోయిన వాటిని కూడా తన దృష్టికి తీసుకురావాలని గోపి కోరారు.

రెండో విడత గడప గడపకు

మన ప్రభుత్వం నిధులు

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండో విడత గడప గడపకు మన ప్రభుత్వం నిధులు విడుదలకు అంగీకరించారన్నారు. ఈ నిధులతో అవసరమైన పనులన్నింటినీ పూర్తి చేసుకుందామని సూచించారు. పట్టణంలోని ఆధ్యాత్మిక కార్యక్రమాలు, అలాగే పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు చేసుకునే సమయంలో వార్డు ఇన్‌చార్జ్‌ల సూచనల మేరకు తాగునీరు సరఫరా చేసే విధంగా కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లాలని వార్డు ఇన్‌చార్జ్‌లు గోపిని కోరారు. అలాగే పట్టణానికి సంబంధించి లజపతిరాయపేటలో ఉన్న శ్మశానంలో రోడ్డు, చెత్త, తుప్పలు, చెట్లు తొలగింపునకు చర్యలు తీసుకోవాలని గోపి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన స్పందించారు. పట్టణాభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారు. అయితే వార్డు ఇన్‌చార్జ్‌లు కష్టించి పనిచేసి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయడానికి కృషి చేయాలని కోరారు. సమీక్షా సమావేశంలో పార్టీ దెందులూరు పరిశీలకుడు యడ్ల తాతాజీ, ఏఎంసీ మాజీ చైర్మన్ సాలా నరసయ్య, జేసీఎస్ జిల్లా కో ఆర్డినేటర్ ఖండవల్లి వాజు, ఆలయాల చైర్మన్‌లు కావలి శ్రీనివాసరావు, జోగి వెంకటేశ్వరరావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చెన్ను విజయ్, వార్డు ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

వెంకటరెడ్డి విగ్రహం ఏర్పాటుకు చీఫ్ విప్ సానుకూలం



నరసాపురంలో చీఫ్ విప్ ప్రసాదరాజును కలిసిన శెట్టిబలిజ నాయకులు

మొగల్తూరు: శెట్టిబలిజ సామాజికవర్గం ఆరాధ్యుడు దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహం నరసాపురంలో ఏర్పాటుకు చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు సానుకూలంగా స్పందించారని శెట్టిబలిజ నాయకుడు పాలా రాంబాబు సోమవారం తెలిపారు. ఆదివారం రాత్రి స్థానిక చీఫ్ విప్ కార్యాలయంలో ఆయనను కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నామని, అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. చీఫ్ విప్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, కుక్కల శ్రీనివాస్, కోలా లక్ష్మీ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

వైఎస్సార్ సీపీ పటిష్టతకు కృషి చేయాలి



యలమంచిలిలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల గోపికి స్వాగతం పలుకుతున్న ఎంపీపీ రావూరి వెంకటరమణ

యలమంచిలి: వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో పాలకొల్లు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కార్యకర్తలంతా పనిచేయాలని పార్టీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. యలమంచిలిలో ఎంపీపీ రావూరి వెంకటరమణ ఇంటి వద్ద సోమవారం జరిగిన వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 ఎన్నికల్లో పాలకొల్లు నియోజకవర్గంలో మన పార్టీ గెలవకపోయినా జగనన్న అభివృద్ధి విషయంలో పాలకొల్లు నియోజకవర్గానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అభివృద్ధిలో నియోజకవర్గంలోని దగ్గులూరు మెడికల్ కళాశాల ఏర్పాటు, ప్రతి గ్రామంలోనూ రోడ్లు, తాగునీటికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. సంక్షేమంలో పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా ప్రజలందరికీ సమప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ పథకాలు వలంటీర్ల ద్వారా లబ్ధిదారుల ఇళ్లకు లేదా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేశారన్నారు. ఈ విషయాలన్నింటినీ కార్యకర్తలు ప్రజలకు గుర్తు చేసి ఫ్యాన్ గుర్తుకు ఓటేసేలా కృషి చేయాలని గోపి కోరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లుల బుజ్జి, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ చివటపు నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు తావూరి వెంకట కోటి మురళీకృష్ణ (బుజ్జి), దొంగ విజయ్‌కుమార్, కాసా రాంబాబు, మేడిది పెద్దిరాజు, ఉండ్రు తాతయ్య, వెలిచేటి నరసింహవర్మ, బర్రే చంద్రరావు, కోళ్ల శ్రీను, ఆకుల సూరిబాబు, గవర సురేంద్ర, చిలుకూరి సతీష్, కాసా పెదకాపు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌ను పునః ప్రారంభించాలి

పెనుమంట్ర: పొలమూరు గ్రామంలో ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందక ఇబ్బంది పడుతున్నారని, వెంటనే గతంలో నిర్వహించి మూసివేసిన వాటర్ ప్లాంట్‌ను పునరుద్ధరించాలని కోరుతూ సోమవారం సర్పంచ్ కాకర రాజేశ్వరరావుకు సీపీఎం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. స్పందించిన సర్పంచ్ గ్రామంలో అన్ని ప్రాంతాలకు తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్లాంట్‌ను పునః ప్రారంభించేందుకు కూడా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

29న మార్టేరులో కనకదుర్గమ్మకు వెండి చీర అలంకరణ

పెనుమంట్ర: మార్టేరులోని పాలకొల్లు రోడ్డులో గల శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి రూ.16 లక్షలు వ్యయంతో తయారు చేసిన వెండి చీరను ఈనెల 29వ తేదీన అలంకరించనున్నట్లు దేవస్థానం కమిటీ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాధరాజు చేతుల మీదుగా ఈ అలకరణ జరుగుతుందని, మధ్యాహ్నం 3గంటలకు దాతలకు వేదపండితులతో ఆశీర్వచనం, చిరు సత్కారం ఉంటుందని పేర్కొన్నారు. పరిసర గ్రామాల భక్తులు పాల్గొనాలని వారు కోరారు.

అఖండ అన్నసమారాధన

పెనుమంట్ర: గణపతి నవరాత్రులు సందర్భంగా సోమవారం పలు గ్రామాల్లోని గణపతి విగ్రహాల వద్ద స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిగాయి. బ్రాహ్మణచెర్వు సెంటర్‌లోని వినాయకుని ఆలయం వద్ద సాయినాథ కల్యాణ మండపం అధినేత తేతలి సాయిబాబారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహానికి సోమవారం నిమజ్జనోత్సవం నిర్వహించి సాయంత్రం కల్యాణ మండప ఆవరణలో అఖండ అన్నసమారాధన నిర్వహించారు. వెలగలవారిపాలెం రామాలయం వద్ద వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాడి రాజారెడ్డి విరాళాలతో ఏర్పాటు చేసిన భారీ విగ్రహానికి ప్రత్యేక పూజలు జరిగాయి. గ్రామ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో ఈనెల 30న వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో స్వామివారిని ఊరేగించి నిమజ్జనోత్సవం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో గణేష్ విగ్రహాల నిమజ్జనం



మొగల్తూరు వెలిదివారి వీధిలో ఏర్పాటు చేసిన వినాయకున్ని గ్రామంలో ఊరేగిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాలను ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం కొప్పర్రు, రుస్తుంబాద, సారవ, యర్రంశెట్టివారిపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలను ఉత్సవ కమిటీ సభ్యులు మేళతాళాలతో ఊరేగించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని నిమ్జనం చేశారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: గణపతి నవరాత్రులను పురస్కరించుకుని సోమవారం వినాయక నిమజ్జనాలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని శేరేపాలెం, కేపీ పాలెం, రామన్నపాలెం గ్రామాలతో పాటు స్థానిక వెలిదివారి వీధిలో ఏర్పాటు చేసిన వినాయకుడిని గ్రామంలో ఊరేగించి నిమజ్జనం చేశారు. తీన్ మార్ డప్పులు, యువకుల నృత్యాలు, బాణసంచా కాల్పులతో వినాయకుడిని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు.

వైద్యురాలిపై చర్యలు తీసుకోవాలి



పెనుగొండలో తహసీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

పెనుగొండ: శిశు మరణానికి కారణమైన పెనుగొండ సీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ విజయలక్ష్మిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నాయకులు సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేసి తహసీల్దారు గురుమూర్తి రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈనెల 20న చినమల్లంకు చెందిన గర్భిణి మామిడిశెట్టి జ్యోతికి వైద్యం చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించారని, వైద్యం వికటించడంతో ఎటువంటి రిఫరల్ కార్డు ఇవ్వకుండా బయటకు పంపించడం వలన ప్రయివేటు ఆసుపత్రిలో జాయిన్ చేసుకోలేదని ఆరోపించారు. దీంతో ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించేటప్పటికే విషమంగా మారడంతో తల్లి ప్రాణాలు మాత్రమే నిలిచాయన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు, గుర్రాల సత్యనారాయణ, నాగశెట్టి గంగారావు, నీలాపు ఆదినారాయణ, మాదాసు నాగేశ్వరరావు, ఆర్.వెంకటేష్, షేక్ పాదుషా పాల్గొన్నారు.

తరపట్ల మోహన్‌కు అవార్డు



దుబాయ్‌లో అవార్డు స్వీకరిస్తున్న మోహన్

పెనుగొండ: దుబాయ్‌లో వైఎస్సార్ సీపీ ప్రవాసాంధ్ర టీమ్‌లో పనిచేస్తూ సోషల్ మీడియాలో పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు ప్రవాసాంధ్రులకు అందిస్తున్న సేవలకు గానూ కొడమంచిలికి చెందిన తరపట్ల మోహన్ ఏపీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సజ్జల భార్గవ్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఆదివారం రాత్రి దుబాయ్‌లో జరిగిన సోషల్ మీడియా ఆత్మీయ సమావేశంలో ఈ అవార్డును అందుకున్నట్లు మోహన్ వివరించారు. కార్యక్రమంలో ఏపీఎన్ఆర్‌టీఎస్ చైర్మన్ మేడపాటి వెంకట్, ఏపీఎస్‌డీసీ చైర్మన్ చల్లా మధుసూధన్ రెడ్డి, ఎన్ఆర్ఐ ప్రభుత్వ సలహాదారులు సత్తి ప్రసన్న సోమిరెడ్డి, యూఏసీ కో ఆర్డినేటర్ అక్రమ్, డైరెక్టర్ ఇలియాస్ పాల్గొన్నారని తెలిపారు. మోహన్‌ను ఏఎంసీ మాజీ చైర్మన్ సుంకర ఇందిర సీతారామ్, సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, ఆచంట సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు కాండ్రేగుల సత్యనారాయణ, పార్టీ నాయకులు అభినందించారు.

సనాతన ధర్మాన్ని కాపాడుతూ అభివృద్ధికి పాటుపడాలి



స్థానిక మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం

ఆకివీడు: సనాతన ధర్మాన్ని కాపాడుతూ ఆలయాల అభివృద్ధికి నూతన పాలక వర్గాలు కృషి చేయాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహారాజు చెప్పారు. స్థానిక మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి ఆలయ నూతన పాలకవర్గ చైర్మన్‌గా గుర్రం హరనాథ్, డైరెక్టర్లతో దేవస్థానం ఈఓ ఎం.రఘునాథ్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సింహారాజు మాట్లాడుతూ చైర్మన్ హరనాథ్ ఆలయ అభివృద్ధికి కొన్నేళ్లుగా కృషిచేస్తున్నారని చెప్పారు. డైరెక్టర్లను కూడా ఆలయ అభివృద్ధికి చేస్తున్న సేవల్ని గుర్తించి నియమించినట్టు తెలిపారు. చైర్మన్ హరనాథ్ మాట్లాడుతూ పదవికి వన్నె తెచ్చే విధంగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తూ, భక్తులకు సేవలందిస్తానని చెప్పారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, ఏఎంసీ చైర్మన్ ఎస్కే. రసూల్ బీబీ, మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ మోటుపల్లి గంగాధరరావు, తూర్పుకాపు డైరెక్టర్ జగ్గురోతు విజయ్‌కుమార్, పెద్దింటి అమ్మ దేవస్థానం చైర్మన్ బొమ్మారెడ్డి మాధవరెడ్డి పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎలుకల నిర్మూలనపై రైతులకు అవగాహన



పడమటిపాలెంలో ఎలుకల బొర్రెలను గుర్తించే విధానాన్ని వివరిస్తున్న ఏఓ రహీమ్



యలమంచిలిలో వరి చేల గట్లపై ఉన్న ఎలుకల కన్నాలను రైతులచేత మట్టితో పూడ్పిస్తున్న ఏవో చిందులూరి దేవి

మొగల్తూరు: సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపట్టినట్లు మండల వ్యవసాయాధికారి అబ్దుల్ రహీమ్ తెలపారు. సోమవారం మొగల్తూరు పంచాయతీ పడమటిపాలెంలో ఎలుకల బొర్రెలను గుర్తించే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. మంగళవారం ఎలుకల నిర్మూలనకు వినియోగించే బ్రోమోడెలిన్ మందును రైతులకు పంపిణీ చేయనున్నామని, గ్రామ సచివాలయాల ద్వారా నూనెలో కలిపిన బ్రోమోడెలిన్ మందును రైతులకు అందించేందుకు ఏర్పాట్లు చేశామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ కోరారు.

యలమంచిలిలో..

యలమంచిలి: రైతులంతా సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వ్యవసాయాధికారి చిందులూరి దేవి కోరారు. ప్రతి రైతు భరోసా కేంద్రం వద్ద మంగళవారం బ్రోమోడయోలిన్ మందును ఉచితంగా ఇస్తున్న నేపథ్యంలో సోమవారం ఏఓ దేవితో పాటు వ్యవసాయ సిబ్బంది రైతులచేత పొలం గట్లపై ఉన్న ఎలుకల కన్నాలను మట్టితో మూసివేయించారు. ఏ కన్నాలైతే మంగళవారం తెరచుకుని ఉంటాయో వాటి వద్ద బ్రోమోడయోలిన్ మందు పొట్లాలను ఉంచి ఎలుకలను నివారించాలని ఆమె కోరారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: సామూహిక ఎలుకల నిర్మూలనలో భాగంగా సోమవారం మండల వ్యవసాయాధికారి ఎ.జ్యోత్స్నల రైతులకు క్షేత్రస్థాయిలో ప్రయోగాత్మకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చిన మందును చిన్న చిన్న పొట్లాలుగా కట్టి బొరియల వద్ద ఉంచాలన్నారు. ఈ మందును మంగళవారం ఉదయం అన్ని సచివాయాలు, రైతు భరోసా కేంద్రాల వద్ద ఉచితంగా సరఫరా చేస్తారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జీవీఎస్‌వీఆర్‌ఎం స్కూల్‌లో ప్రభాత భేరి



ప్రభాత భేరిలో పాల్గొన్న విద్యార్థులు

పాలకొల్లు సెంట్రల్: నా మట్టి నా దేశం ప్రభాత భేరి కార్యక్రమం వల్ల దేశ సమగ్రత, ఐక్యత మరింత బలోపేతం అవుతుందని జీవీఎస్‌వీఆర్‌ఎం స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రాయపూడి భవానీప్రసాద్ అన్నారు. సోమవారం పాఠశాలలో నా మట్టి నా దేశం ప్రభాత భేరి కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ దేశ ప్రజలంతా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారన్నారు. ఒకే భారతం, శ్రేష్ట భారతం కోసం దేశం నలుమూలల సేకరించిన మట్టిని అమృతవనంగా సృష్టించబడుతుందన్నారు. జన్మనిచ్చిన తల్లిని, స్వేచ్ఛగా జీవించేందుకు అవకాశం కల్పించిన దేశాన్ని గౌరవించుకునేలా చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం కావాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశికళ, చంద్రకళ, త్రిమూర్తులు, బొక్కా భవాని దుర్గ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీవెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

పాలకొల్లు అర్బన్: శ్రావణ శుద్ధ ఏకాదశి సందర్భంగా వాలమర్రు గ్రామంలో వేంచేసి యున్న శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు, అమ్మవార్లకు ప్రత్యేక కుంకుమ పూజలు, అష్టదళ పాద పద్మారాధన పూజలు చేశారు. ఆలయ అర్చకస్వామి పెద్దింటి మణికిరణ్ బ్రహ్మత్వంలో భక్తులకు సేవలందించారు.

ప్రమాదకరంగా డ్రెయిన్

నరసాపురం: పట్టణంలో రాజరాజేశ్వరి థియేటర్‌కు వెళ్లే దారి మలుపులో ఉన్న డ్రెయిన్ ప్రమాదకరంగా ఉంది. డ్రెయిన్‌పై మూత లేకపోవడం, సరిగ్గా మలుపులో గొయ్యి ఉండటంతో అటుగా వెళ్లేవారు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో పలు సినిమా థియేటర్లు, ఆసుపత్రులు ఉండటంతో నిత్యం వందలాది మంది ఇటుగా ప్రయాణిస్తుంటారు. వారంతా భయపడుతూ అడుగులు వేయాల్సిన పరిస్థితి. మున్సిపల్ అధికారులు సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

చేనేత కార్మికులకు న్యాయం చేయాలి



ఆప్కో మాజీ డైరెక్టర్ తమ్మా అనంత నాగభూషణం

యలమంచిలి: పాలకొల్లు నియోజకవర్గంలో చేనేత వృత్తి చేసే వివిధ ఉప కులాలకు చెందిన వారంతా ఫ్రంట్‌గా ఏర్పడి వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళితే కొన్ని సమస్యలు మాత్రమే పరిష్కారమయ్యాయని ఆప్కో మాజీ డైరెక్టర్, వైఎస్సార్ సీపీ నాయకుడు తమ్మా అనంత నాగ భూషణం చెప్పారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నియోజకవర్గంలో సుమారు 12 వేల చేనేత కార్మిక కుటుంబాలు ఉండగా కేవలం 341 మంది కుటుంబాలకు మాత్రమే వైఎస్సార్ నేతన్న నేస్తం అందుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత వృత్తికి ఆదరణ కోల్పోతున్న దశలో చేనేత కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు వైఎస్సార్ నేతన్న నేస్తం పథకంలో రూ.24 వేలు ఇవ్వడం మంచి పరిణామం అన్నారు. అయితే ఇప్పటికే అనేక మంది కార్మికులు చేనేత గిట్టుబాటు కాక ఇతర వ్యాపకాలకు మరలిపోయారన్నారు. అటువంటి వారికి నేతన్న నేస్తం అందడం లేదన్నారు. గతంలో చేనేత పని చేసినా ఇప్పుడు చేయడం లేదనే కారణంగా చేనేత కార్మికులకు 50 ఏళ్లకు ఇచ్చే పింఛన్ ఇవ్వడం లేదన్నారు. కనుక ప్రభుత్వ నిబంధనల్లో మార్పు తీసుకువచ్చి చేనేత కుటుంబాలు అందరికీ నేతన్న నేస్తం వర్తింప చేయడంతో పాటు, 50 ఏళ్ల నిండిన వారందరికీ పింఛన్ మంజూరు చేయాలని కోరారు.